# 5

# అన్య ఆరాధన

దేవుడు ఏమి కోరుతున్నాడో, ఆరాధనలో మానవ కల్పనాశక్తిని ఆయన ఎందుకు అంగీకరించడో గ్రహించడానికి మనకు సహాయపడవలసిన నిజ ఆరాధన యొక్క స్వభావము మరియు నిర్ణయ ప్రమాణాల సంపూర్ణ జ్ఞానాన్ని విగ్రహ సంబంధమైన ఆరాధనను గూర్చిన చర్చ మనకు ప్రసాదించవచ్చు. విగ్రహారాధనలో నిజ ఆరాధననుండి తొలిగిపోవునట్లు ఏమి చేర్చబడింది?

> ప్రాచీన కాలములలోని విగ్రహారాధన నిజ ఆరాధననుండి రెండు రూపాల్లో తొలిగిపోయినట్టు చేర్చబడ్డాయి: అబద్ధ దేవతలను ఆరాధించడం, ప్రతిమలవలన గాని మరోవిధంగా గాని; ప్రతిమల మూలంగా (యెహోవాను) ప్రభువును ఆరాధించడం.[1]

విగ్రహారాధన ఆరాధనే. ఆరాధన అంతా దేవునికి అంగీకారమయ్యిందైతే, అప్పుడు విగ్రహారాధనలో ఏ తప్పు లేదు. నిశ్చయంగా విగ్రహాలు నిరాకరింపబడాలి ఎందుకంటె అవి (నిజము కాని) అబద్ధ దేవతలు; నిజ దేవుని ఆరాధించడంలో, విగ్రహారాధన సంబంధమైన ఆచారములను ఉపయోగించడం ఆయనకు అంగీకారమేనా? దేవుడు కోరేదంతా కేవలం ఆరాధనయే అయ్యున్నట్టయితే, దేవునికి భౌతిక ప్రాతినిధ్యంగా ఉన్న ప్రతిమను ఆరాధించడం తప్పా? ఆరాధనలో ప్రతిమలను ఎందుకు ఉపయోగించకూడదో దేవుడు వివరించాడు:

> హోరేబులో యెహోవా అగ్ని జ్వాలల మధ్యనుండి మీతో మాటలాడిన దినమున మీరు ఏ స్వరూపమును చూడలేదు. కావున మీరు చెడిపోయి … యే … ప్రతిమనైనను … విగ్రహమును మీకొరకు చేసికొనకుండునట్లును, … నమస్కరించి వాటిని పూజింపకుండునట్లును మీరు బహు జాగ్రత్తపడుడి (ద్వితీయోపదేశకాండము 4:15–19).

దేవుని ఆరాధించుటలో భూసంబంధమైన ఏ ప్రతిమను ఉపయోగింపకూడదు ఎందుకంటె ఆయన భౌతికమైన జీవి కాడు. ఆరాధనలో తనకు ప్రాతినిధ్యమివ్వడానికి విగ్రహాలను ఉపయోగించడం ఆయన నిరాకరిస్తాడు. ఆయన ఆత్మ జీవి (యోహాను 4:23, 24). భౌతిక రూపంలో ఆయన ఆలోచింపబడకూడదు.

**అబ్రాహాము, అతని కాలము**

విగ్రహారాధనకు సంబంధించిన తొలి బైబిలు ప్రతిపాదనను యెహోషువ ఉదహరించాడు: "… 'ఆదికాలమునుండి మీ పితరులు, అనగా అబ్రాహాముకును

నాహోరుకును తండ్రియైన తెరహు కుటుంబికులు నది (యూఫ్రటీసు) అద్దరిని నివసించి యితర దేవతలను పూజించిరి' " (యెహోషువ 24:2). ఈ దేవతల స్వభావాలు బైబిలులో ప్రస్తావించబడక పోగా, మెసపొతొమియలోని సుమేరియ ప్రజల ప్రాచీన రికార్డులనుండి అంతర్ దృష్టిని పొందవచ్చు. నాహోరు, అబ్రాహాము నివసించినది అక్కడే.[2]

అబ్రాహాము విగ్రహారాధన సంబంధమైన పూర్వ చరిత్రనుండి వచ్చాడు, అతని బంధువులు సహితం విగ్రహములను ఆరాధించారు. అతడు ఊరునుండి బయలు వెళ్లక ముందు అన్య దేవతలను ఆరాధింపక ఉండవచ్చు; అతడు అలా చేసియుంటే, అద్వితీయ సత్యదేవుడైన యెహోవాను అతడు ఆరాధింప సాగినప్పుడు, ఆచారాన్ని అతడు మానుకొనియుండవచ్చు.

## యాకోబు మరియు రాహేలు

తన తండ్రి గృహ దేవతను, విగ్రహమును రాహేలు తెచ్చుకొన్నది (ఆదికాండము 31:19, 30–35), గనుక ఆమె, ఒకవేళ యాకోబు కూడ వాటిని పూజించియుంటారని కొందరు ఊహించారు. అది నిజం కాకపోవచ్చు.

> తన యౌవన కాలపు మతము యొక్క బాంధవ్యం రాహేలుకింకను ఉండగా, గృహ దేవతలు చట్టపరమైన లేక ద్రవ్యపరమైన విలువ ఆమెకు ఉండియుండవచ్చు. అది మత సంబంధమైనది కాకపోవచ్చు. గృహ దేవతలు కలిగియున్నవారు కుటుంబ సొత్తును స్వతంత్రించుకొనేలా నిలిచినట్టు నూజి సమాచారము సూచిస్తుంది. యాకోబు తనతో జీవించిన కాలములో లాబానుకు సహజమైన కుమారులు ఉండినట్లయితే గృహ దేవత వారిదైయుండేది. తన భర్తయైన యాకోబుకు ఆ అనుకూల పరిస్థితి ఉండాలని రాహేలు కోరినట్టుంది.[3]

గృహ దేవతను కలిగియుండటం అనేది చట్టపరమైనదే గాని మతపరమైనది గాదు. లాబాను యొక్క గృహ దేవతను రాహేలు తీసికొని వెళ్లటం ఆమె విగ్రహాలను ఆరాధించినట్టు రుజువు కాదు.

స్తంభములు నిలబెట్టుటమనే యాకోబు అలవాటు (ఆదికాండము 28:18, 22; 31:13; 35:14). అతడు వాటిని ఆరాధించినట్టు రుజువు కాదు. ఆ స్తంభాలు జ్ఞాపక చిహ్నాలు (ఆదికాండము 35:20; 2 సమూయేలు 18:18) లేక ఆ పలాని స్థలాలలో సంభవించిన సంఘటనలను సూచించినవైయున్నవి (ఆదికాండము 31:44–52; నిర్గమకాండము 24:4).

యాకోబుతోనున్న కొందరు ప్రజలు విగ్రహాలను కలిగి ఉన్నారు. వారి విగ్రహాలను పారవేయుమని అతడు వారికి చెప్పాడు. అతడు వాటిని పాతిపెట్టాడు కూడ (ఆదికాండము 35:2–4). అతడు విగ్రహాన్ని అంగీకరించలేదని అతని చర్యలు చెప్పుతున్నాయి. అతడు వాటిని ఎన్నడూ సేవించి ఉండకపోవచ్చునని సూచించనూ వచ్చు.

## ఐగుప్తులో ఇశ్రాయేలీయులు

ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నివసించిన 430 సంవత్సరాల కాలంలో విగ్రహాలను

ఆరాధించియుండవచ్చు. యెహోషువ 24:14 మరియు యెహెజ్కేలు 20:5-8 దీనిని సూచిస్తున్నట్టుంది.

అద్వైతులు - జాతీయ, ప్రాంతీయ, వ్యక్తిగత దేవతలను ఆరాధించేవారు. జంతువులు, నరులు, మానవ తలలు గల జంతువుల వంటి ఆయా దేవతలు వారి ప్రాచీన చిత్ర లేఖనము మరియు విగ్రహములు సూచిస్తున్నాయి. సూర్యుడు, చంద్రుడు, గాలి, నైల్ నది దేవతలుగా భావించబడ్డాయి. దాదాపు బాహ్యమైన ప్రతి పెద్ద ప్రభావము దేవతగా చూడబడింది: పిండోత్పత్తి, వర్షము, గాలి, అగ్ని, తెగుళ్లు, తేళ్లు, నాగుపాములు, మరియు మొసళ్లు సహితము అలా చూడబడ్డాయి. ఐగుప్తుపై దేవుడు రప్పించిన తెగుళ్లు ఐగుప్తు దేవతలపై దేవుని యొక్క అత్యాధికతను కనుపరచాయి (నిర్గమకాండము 12:12).

ఇశ్రాయేలు ఆరాధించుటకు అహరోనుచే చేయబడిన దూడను అహరోను ఐగుప్తీయులనుండి కాపీ చేసినట్టు కొందరు తలంచుతారు (నిర్గమకాండము 32:1-5). యరోబాము కూడ ఐగుప్తులో నివసించినందువలన అతడు ఇశ్రాయేలు పది గోత్రముల కొరకు రెండు దూడ ప్రతిమలను చేయుటలో ప్రభావితుడైయుండవచ్చు (1 రాజులు 11:40; 12:26-33). ఈ ఊహలను స్థాపించడానికి ఎట్టి రుజువును లేదు.

## ఇశ్రాయేలు పొరుగువారి మధ్య విగ్రహారాధన

**కనానీయులు**

ఐగుప్తును విడచి నలభై సంవత్సరములు అరణ్యములో సంచరించిన తరువాత, విగ్రహములతో నిండియున్న కనాను దేశములోనికి ఇశ్రాయేలీయులు ప్రవేశించారు. విగ్రహాల్ని ఆరాధించేలా తన ప్రజలు ప్రభావితం చేయబడతారని ఎరిగి, దేవుడు ఈ హెచ్చరికను యిచ్చాడు:

> వారి దేవతలకు సాగిలపడకూడదు, వాటిని పూజింపకూడదు; వారి క్రియలవంటి క్రియలు చేయక వారిని తప్పక నిర్మూలము చేసి, వారి విగ్రహములను బొత్తిగా పగులగొట్టవలెను. నీ దేవుడైన యెహోవానే సేవింపవలెను (నిర్గమకాండము 23:24, 25ఎ).
>
> నీవు వారి దేవతలను సేవించినయెడల అది నీకు ఉరియగును (నిర్గమకాండము 23:32బి).

నిబంధన, పది ఆజ్ఞలు (ద్వితీయోపదేశకాండము 4:13), ఏ యితర దేవతలను ఇశ్రాయేలు కలిగియుండకుండ నిషేధించింది (నిర్గమకాండము 20:3; ద్వితీయోపదేశ కాండము 5:7). వారి చుట్టునున్న దేశముల విగ్రహారాధన ఆచారముల వెంట వారి దేవుని ఆరాధన నకిలీ చేయబడకూడదు (ద్వితీయోపదేశకాండము 20:17, 18).

కనానులో ప్రవేశించిన తరువాత, యెహోషువ నాయకత్వము క్రిందను, యెహోషువతోనున్న పెద్దల కాలములోను ఇశ్రాయేలు దేవుని మంచిగా సేవించారు (న్యాయాధిపతులు 2:7). అప్పుడు జనులు విగ్రహములను సేవించియుండవచ్చు

(యెహోషువ 24:20, 23), కాని యెహోషువ తరువాత వచ్చిన తరములవారు ఎక్కువగా యితర దేవతలను సేవించారు (న్యాయాధిపతులు 2:10–13). ఇశ్రాయేలీయులు నీతిగల న్యాయాధిపతులచే నడిపింపబడినప్పుడు ఇది ప్రత్యేకంగా నిజమైయుంది (న్యాయాధిపతులు 2:16–19; 10:5, 6).

కనానీయుల దేశము బహుదేవతారాధన కలదై జాతీయ దేవతలను మరియు అనేక తక్కువగా ఎరుకైన దేవతలను సేవించారు. ఈ దేశములలో సహజమైన అలవాటు తమ్మును ఓడించిన దేశపు దేవతలను తమ దేవతలతో చేర్చుకొనడమైయుంది. వారి దేవతలను విడచిపెట్టకుండ తమ్మును జయించినవారి దేవతలను వారంగీకరించారు. తమ్మును ఓడించిన దేశపు దేవతలు తమ దేవతలకంటె అధికమైనవని లేకుంటే వారు ఓడింపబడేవారు కాదని యోచించారు.

ఇశ్రాయేలీయులు కనానులో ప్రవేశింపగా కనానీయుల దేవతలు ఇశ్రాయేలుకు ఉరిగా మారాయి. కనానులోనున్న ప్రజలనందరిని చంపి వారి దేవతలను లయపరచి వారితో వియ్యమంద కూడదని దేవుడు ఆజ్ఞాపించాడు (ద్వితీయోపదేశకాండము 7:1–5). దానికి కారణం రెండు రకాలు కావచ్చు: (1) వారితో కలిసిపోతే ఇశ్రాయేలు విగ్రహా రాధనలోనికి నడిపింపబడవచ్చు (ద్వితీయోపదేశకాండము 7:3, 4), (2) ఐగుప్తీయుల మధ్యనున్న రోగములతో ఇశ్రాయేలు నిండియుండవచ్చు (ద్వితీయోపదేశకాండము 7:15). లైంగిక సంబంధమైన వారి అలవాట్లను బట్టి కనానీయులు వాటితో బాధింపబడుతున్నారు.

**అష్షూరీయులు**

అష్షూరీయులు ఇశ్రాయేలుకు ప్రత్యేకించి ఉత్తర గోత్రములవారికి పీడగా మారారు. వారు కడకు ఇశ్రాయేలును జయించి అష్షూరునకు తీసికొనిపోయి అక్కడ చెదరగొట్టారు. క్రీ.పూ. 730 ప్రాంతంలో తిగ్లత్పిలేసెరు III గలిలయ మీదికి దండెత్తి దక్షిణ రాజ్యమైన యూదాను, ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలును కప్పం కట్టేలా బలవంతపెట్టాడు. ఒక దశాబ్దం తరువాత శారగన్ III ఇశ్రాయేలు రాజధానియైన సమరయను పట్టుకొని ధనికులైన, నిపుణులైన జనులను తీసికొనిపోయి అన్యదేశముల జనులతో ఆ ప్రాంతాన్ని నింపాడు.

అష్షూరీయులు మాత్రం బబులోనీయుల వలెనే బహుదేవతారాధన స్వభావం కలిగినవారు. అష్షూరు వారి ప్రముఖ జాతీయ దేవత ప్రకృతిలోని ప్రతి విషయాన్ని స్వాధీనం చేసికొన్నట్టు భావింపబడ్డారు. అనేక యితర దేవతలను కలిగియున్నారు. జాలరులకు, ఫలములను పెంచేవారికి, పశువులను పెంచేవారికి, వ్యవసాయదారులకు సహాయం చేయుటలో దేవతలు ప్రధానమైనవని తలంచారు. యాజకులు దయ్యములను తోలేవారుగాను, దీర్ఘదర్శులుగాను, బలులతోపాటు దేవాలయ సంబంధమైన కర్మలు, కీర్తనలు, ప్రార్థనలు, విలాపములు జరిగించేవారుగాను ఉండేవారు. అనేకమంది స్త్రీలు పిండోత్పత్తి ఉత్సవాల్లో పాల్గొని, ఏడ్చువారుగాను, కలల భావాలు చెప్పేవారుగాను ఉండేవారు.

**బబులోనీయులు**

క్రీ.పూ. 597లో ఇశ్రాయేలు బబులోను వశమయింది. బబులోనీయులు అనేకమంది యూదులను బబులోనుకు కొనిపోయారు. అక్కడ, చెరలో, వారి విగ్రహారాధననుండి శుద్ధీకరింపబడ్డారు.

బబులోనీయులును, అష్షూరీయులును సుమేరీయులనుండి బహుదేవతారాధనను అప్పుతెచ్చుకున్నారు. బబులోనీయుల జాతీయ దేవత – మెరోదకు (యిర్మీయా 50:2), ఇది అష్షూరీయుల దేవతయగు అష్షూరుకు సమమైనది. ఈ దేశాలకు అనేక యితర దేవతలు కూడ ఉండేయి, అవి వారి జీవితాలను కంట్రోల్ చేస్తాయని వారు తలంచేవారు. వారు దయ్యములయందును నమ్మారు. వాటిని పారదోలడానికి వారి యాజకులకు శక్తి యుండినట్టు వారు నమ్మేవారు. సంగీతంతోను, విలాపంతోను వారి దేవతలను ఊరడింప జేసే ప్రత్యేక కార్యం కొందరు యాజకులు చేసేవారు. జంతువులు బలియర్పించబడి, వాటి రక్తం పోయబడేది. ఏదియెలాగున్నా, అర్పించినదాన్ని దహించినట్టు ఏ సూచనా లేదు. వారి ప్రధాన పండుగలలో ఒకటి క్రొత్త సంవత్సరాన్ని పండుగగా చేయడం. స్త్రీలు యాజకురాండ్రుగా పలు సామర్థ్యాల్లో పని చేశారు. కొందరు పవిత్ర జీవితం జీవించ కోరారు, మరి కొందరైతే దేవాలయపు వేశ్యలుగా ఉండేవారు. ఆయా స్థలాలు ఉపయోగింపబడ్డాయి, కాని దేవాలయాలు ఆరాధనకు బహు ముఖ్యమైన స్థలాలుగా ఉండేవి.

## సంగ్రహం

వారు ఎక్కడ జీవించినా, అబ్రాహామును అతని సంతతివారును విగ్రహములను ఆరాధించేవారిచే చుట్టబడ్డారు. కనాను దేశము విగ్రహారాధనచే నిండియుంది. అద్వితీయ సత్య దేవునికి నమ్మకంగా ఉండిపోవడం వారికి సవాలుగా మారింది. తమ చుట్టునున్న దేశముల వారివలెనే, ఇశ్రాయేలు తమ జాతీయ దేవుడు – ఇశ్రాయేలు కేసులో, యెహోవాతో పాటు కొన్నిసార్లు యితర దేవతలను చేర్చారు. శీతాకాలపు రాత్రులలో చలికి తట్టుకోలేక దుప్పటి మీద దుప్పటి కప్పుకొన్నట్టు, ఇశ్రాయేలు దేవతలను చేర్చుకొనేది. ఎంత ఎక్కువమంది దేవతలను పూజించితే అంత ఎక్కువైన సహాయం వస్తుందనే అన్య దేవతారాధకుల తలంపును వారు కూడ ఆదరించారు.

తమ చెరకు ముందు, తమ చుట్టునుండిన దేశముల దేవతలను యూదులు తరచుగా ఆరాధిస్తుండేవారు. బబులోను చెరానంతరం, తమ స్వదేశానికి తిరిగి వెళ్లిన శేషము మరియు యూదాలో జీవించినవారు – క్రీస్తు అవతరించినంతవరకు విగ్రహముల ఆరాధించుటనుండి తొలిగిపోయారు.

సూచనలు

[1]Steven Barabas, "Idolatry," in The New International Dictionary of the Bible, ed. J. D. Douglas and Merrill C. Tenney (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan

Publishing House, 1987), 3:459. [2]సమరయుల మతం, ప్రాథమికంగా బహుదేవత్వం, అది ప్రతి పట్టణంలో ఒక పట్టణపు దేవతను కలిగివుంటుంది, ఆ దేవత అనేక దేవతలచేత సహకరించబడుతుంది అనే భావన కలిగివుంది. ప్రతి పౌరుడు ఒక వ్యక్తిగత దేవుళ్ళను కలిగి ఉంటాడు. వారి దేవుళ్ళు దేవాలయంలో ఉంచబడి, ఖరీదైన వస్త్రాలతో అలంకరింపబడి, ఆహారర్పాణలు చెల్లిస్తారు, బలి అర్పణలను చెల్లించి సేవిస్తారు, పాటలతో వినోదపర్చుతారు, స్త్రీ పురుషుల వేశ్యలు ఆరాధిస్తు సారవత్త్వం మత విధానాన్ని అవలంభిస్తారు. యెహెజ్కేలు 8:14లో తమ్మూజు దేవత, ఉద్భిజాల దేవతగా పేర్కొనబడింది. వేసవి కాలంలో ఫలములు నశించిపోతున్నాయి, వసంతకాలంలో చిగురించును గనుక దేవత వేసవి కాలంలో మరణించిందని లేక అవహరించబడిందని జనుల నమ్మకం. వసంత కాలంలో చిగురించినందున దేవత తిరిగి వచ్చిందని కొందరు, తిరిగి రాలేదనేది మరికొందరి నమ్మకం. (Francis R. Steele, “Sumer,” and P. W. Gaebelein, Jr., “Tammuz,” in *The International Standard Bible Encyclopedia*, rev., ed. Geoffrey W. Bromiley [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988]. 4:660. 726). [3]Paul Leslie Garber, “Idolatry,” in The International Standard Bible Encyclopaedia, rev., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:797.